ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేది: 03.07.2026 సమయం: 13.10 గంటలు

ముఖ్యాంశాలు

1. రాష్ట్రంలో నాణ్యమైన రహదారుల నిర్మాణమే ధ్యేయమని ఆర్ అండ్ బి శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి స్పష్టం చేశారు.

2. తెలంగాణ అప్పుల అంశంపై చర్చించేందుకు బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు తారక రామారావు చర్చ కు రావాలని పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు డిమాండ్ చేశారు.

3. రాష్ట్ర పాలనలో కాంగ్రెస్ , బీఆర్ఎస్ పార్టీల వైఫల్యాలను ప్రజల ముందు ఉంచేలా త్వరలో ఒక బహిరంగ చర్చా వేదికను ఏర్పాటు చే స్తామని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు ప్రకటించారు.

4. రాష్ట్రంలోని పలు జిల్లాల్లో ఈరోజు భారీ వర్షా లు కురుస్తాయని వాతావరణ శాఖ వెల్లడించింది.

**కోమటిరెడ్డి**

రాష్ట్రంలో నాణ్యమైన రహదారుల నిర్మాణమే ధ్యేయమని ఆర్ అండ్ బి శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి స్పష్టం చేశారు. 13 వేల కోట్ల రూపాయలతో చేపట్టే 34 ప్యాకేజీల రోడ్డు పనుల్లో , ఈ జూలైలోనే 10 ప్యాకేజీల పనులు ప్రారంభం కానున్నాయని వెల్లడించారు. ఆర్ అండ్ బి శాఖపై సుదీర్ఘ సమీక్ష నిర్వహించిన మంత్రి.. వర్షాకాలం ముగిశాక మూడు షిఫ్టుల్లో పనులు చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే , నూతన హైకోర్టు భవనం , ఉస్మానియా ఆసుపత్రి నిర్మాణాలను డిసెంబర్ 2027 నాటికి పూర్తి చేసి ప్రారంభానికి సిద్ధం చేయాలని గడువు విధించారు. పనుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిస్తూ , తానే స్వయంగా ఆకస్మిక తనిఖీలు చేస్తానని మంత్రి పేర్కొన్నారు.

డెస్క్

**జూపల్లి లేఖ**

తెలంగాణ అప్పుల అంశంపై బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు తారక రామారావుకు పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు బహిరంగ లేఖ రాశారు. 2014లో రాష్ట్రం ఏర్పడే నాటికి అప్పులు , బకాయిలు 90 వేల 161 కోట్లు ఉంటే , 2023 నాటికి బీఆర్ఎస్ ప్రభుత్వం దానిని 8 లక్షల 21 వేల 651 కోట్ల రూపాయలకు పెంచిందని ఆరోపించారు. కాళేశ్వరం , మిషన్ భగీరథ , విద్యుత్ సంస్థల పేరిట భారీగా అప్పులు చేసి భవిష్యత్ తరాలపై భారం మోపారని

విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత 1 లక్ష 77 వేల 58 కోట్ల రూపాయల రుణాలు తీసుకుంటే , గత ప్రభుత్వం చేసిన అప్పుల అసలు , వడ్డీల రూపంలో ఏకంగా 2 లక్షల 8 వేల 681 కోట్ల రూపాయలు చెల్లించాల్సి వచ్చిందని గణాంకాలతో పేర్కొన్నారు. ఈ అప్పులపై అధికారిక పత్రాలతో బహిరంగ చర్చకు తాను ఇప్పటికీ సిద్ధంగా ఉన్నానని మంత్రి జూపల్లి స్పష్టం చేశారు.

డెస్క్

**బీజేపీ**

టెండర్ల కుంభకోణాలు , అవినీతి, పాలనలో ఆయా పార్టీల వైఫల్యాలకు సంబంధించిన వాస్తవాలు , గణాంకాలు, ఆధారాలతో కాంగ్రెస్ , బీఆర్ఎస్ పార్టీల నిజస్వరూపాన్ని ప్రజల ముందు ఉంచేలా బీజేపీ ఒక బహిరంగ చర్చా వేదికను ఏర్పాటు చేస్తుందని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు ప్రకటించారు. బండి సంజయ్ సవాల్‌కు మద్దతుగా 'X' లో స్పందించిన ఆయన , రెండు పార్టీల వైఫల్యాలను ఎండగడతామన్నారు. ప్రధాని మోదీ నాయకత్వంలో తెలంగాణ అభివృద్ధికి కేంద్రం అందించిన సహకారాన్ని కూడా ఈ చర్చా వేదిక ద్వారా ప్రజలకు వివరిస్తామని స్పష్టం చేశారు.

డెస్క్

**శ్రీధర్ బాబు**

న్యూఢిల్లీలోని వాణిజ్య భవన్‌లో కేంద్ర వాణిజ్య , పరిశ్రమల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ఈరోజు "బోర్డ్ ఆఫ్ ట్రేడ్" సమావేశం జరుగుతోంది. ఈ సమావేశానికి

తెలంగాణ ప్రభుత్వం తరఫున ఐటీ , పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు హాజరయ్యారు. అంతర్జాతీయ మార్కెట్‌లో ఎగుమతుల పోటీతత్వాన్ని పెంపొందించడం, రవాణా వ్యయాన్ని తగ్గించేలా లాజిస్టిక్స్ సామర్థ్యాన్ని మెరుగుపరచడం వంటి అంశాలపై ఇందులో ప్రధానంగా చర్చించనున్నారు.

డెస్క్

**సీతక్క**

న్యూఢిల్లీలో కేంద్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి రాజీవ్ రంజన్ సింగ్ అధ్యక్షతన 16వ ఆర్థిక సంఘం సిఫార్సులపై రాష్ట్ర పంచాయతీరాజ్ మంత్రుల కీలక సమావేశం జరుగుతోంది. ఈ సమావేశానికి తెలంగాణ ప్రభుత్వం తరఫున పంచాయతీరాజ్ , గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క హాజరయ్యారు. 16వ ఆర్థిక సంఘం సిఫార్సులు స్థానిక సంస్థల పనితీరుపై చూపే ప్రభావం , గ్రామీణ స్థానిక సంస్థల బలోపేతానికి సంబంధించిన పలు కీలక సూచనలను మంత్రి సీతక్క ఈ సమావేశంలో కేంద్రం దృష్టికి తీసుకెళ్లనున్నారు.

డెస్క్

**కేబినెట్**

2026-27 ఆర్థిక సంవత్సరంలో ఎరువుల పంపిణీ , నిల్వ సౌకర్యాల కల్పన కోసం నోడల్ ఏజెన్సీ అయిన మార్క్ ఫెడ్‌కు 2 వేల 500 కోట్ల రూపాయల రుణాన్ని పొందేందుకు ప్రభుత్వం అనుమతించింది. దీనికి కోసం బ్యాంకు గ్యారంటీ ఇచ్చేందుకు మంత్రిమండలి ఆమోదం తెలిపింది. 2026-27 సంవత్సరానికి గాను

9.50 లక్షల టన్నుల యూరియా , 65 వేల టన్నుల ఎన్‌పీకే , 35 వేల టన్నుల డీఏపీ పంపిణీ లక్ష్యాన్ని ప్రభుత్వం నిర్దేశించింది.

డెస్క్

**విత్తనాలు**

జాతీయ పత్తి ఉత్పాదకత పథకం కింద తెలంగాణలోని 19 జిల్లాల రైతులకు ఉచితంగా నోటిఫైడ్ బీటీ హైబ్రిడ్ పత్తి విత్తనాలను పంపిణీ చేయాలని కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు నిర్ణయించాయి. హైదరాబాద్‌లోని వ్యవసాయ కమిషన్ కార్యాలయంలో ఛైర్మన్ కోదండరెడ్డి , వ్యవసాయ సంచాలకుడు గోపి , విత్తనాభివృద్ధి సంస్థ ఛైర్మన్ అన్వేష్‌రెడ్డిలు ఈ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఎంపిక చేసిన 19 జిల్లాల రైతు వేదికల్లో ఈ పంపిణీ చేపడుతున్నారు. ఇందుకు అయ్యే సబ్సిడీని కేంద్రం 60 శాతం, రాష్ట్రం 40 శాతం చొప్పున భరించనున్నాయి.

డెస్క్

**ఎలక్ట్రిక్ బస్సులు**

JBM ఎలక్ట్రిక్ బస్సులలో వరుసగా హై వోల్టేజ్ బ్యాటరీ ప్రమాదాలు జరుగుతుండటంతో, రాష్ట్రవ్యాప్తంగా ఈ బస్సుల సర్వీసులను తాత్కాలికంగా నిలిపివేస్తూ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఆదేశాలు జారీ చేసింది.

డెస్క్

**ఆది శ్రీనివాస్**

కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు , అభివృద్ధి నిర్ణయాలు నచ్చి వివిధ పార్టీల నేతలు కాంగ్రెస్ వైపు వస్తున్నారని ప్రభుత్వ విప్ , వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్ మండలానికి చెందిన పలువురు నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరిన సందర్భంగా ఆయన వారికి కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ...

బైట్ - ఆది శ్రీనివాస్

పిటిసి, సిరిసిల్ల

**వాతావరణం**

రాష్ట్రంలోని పలు జిల్లాల్లో ఈరోజు భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ వెల్లడించింది. ముఖ్యంగా ఆదిలాబాద్ , కోమురంభీం ఆసిఫాబాద్ , మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్ జిల్లాల్లో భారీ వర్షాల సూచనలున్నాయి. మరికొన్ని జిల్లాల్లో అక్కడక్కడా గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని అధికారులు తెలిపారు.

పీఎన్

**ఆకాడి పండుగ**

ఆసిఫాబాద్ జిల్లాలోని ఆదివాసీ ప్రాంతాల్లో ఘనంగా ' ఆకాడి పండుగ ' వేడుకలు నిర్వహిస్తున్నారు. ఆషాఢ మాసం నెలవంక దర్శనంతో ప్రారంభమైన ఈ వేడుకల్లో

వనదేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. కేసులగూడా , ధనోరా, చింతలమాదర, గిన్నదరి గ్రామాల్లో నిర్వహిస్తున్న పండగలో పురుషులు దగ్గర్లోని అటవీ ప్రాంతానికి వెళ్లి సాంప్రదాయబద్ధంగా పూజలు చేసి గ్రామానికి చెందిన పశువులను అక్కడికి తీసుకువెళ్లి అడవికి గ్రామానికి మధ్య సరిహద్దుగా ఒక గీత గీసి "దాటుడి" అనే సాంప్రదాయం ద్వారా పశువులను దానిపై దాటిస్తున్నారు.

పిటిసి, ఆసిఫాబాద్

**ఇక్రిశాట్**

ఇక్రిశాట్ సరికొత్త సాంకేతికతతో రూపొందించిన 'ICGV 201214', 'ICGV 181030' అనే రెండు అధిక-ఒలిక్ పేరుశనగ రకాలు విడుదలకు సిద్ధమయ్యాయి. పూణేలో జరిగిన ICAR వార్షిక సమావేశంలో ఈ రకాలను గుర్తించారు. సాంప్రదాయ రకాలతో పోలిస్తే ఈ కొత్త వంగడాలలో ఒలిక్ ఆమ్లం చాలా ఎక్కువగా ఉంటుంది.

పిటిసి, సంగారెడ్డి

**భూ సర్వే**

ప్రభుత్వ నిబంధనల ప్రకారం భూ సర్వే పకడ్బందీగా , తప్పులు లేకుండా నిర్వహించాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. భీమారం మండలం మద్దికల్లో నిర్వహించిన గ్రామసభలో ఆయన మాట్లాడుతూ. .. మొదట గ్రామం హద్దులు నిర్ణ యించి తరువాత ప్రభుత్వ , ప్రైవేటు భూములను రీసర్వే చేసి మ్యాపింగ్ చేస్తామన్నారు.

పిటిసి, మంచిర్యాల

**భూముల రీ సర్వే**

రీ సర్వే చేయడం ద్వారా భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి అన్నారు. అమ్మవారిపేటలో భూముల కొలతల శాఖ ఆధ్వర్యంలో గ్రామస్తులకు భూముల రీ సర్వే పై అవగాహన సదస్సును నిర్వహించారు.

పిటిసి, వరంగల్

**డీఈఓ**

రాజన్న సిరిసిల్ల జిల్లా విద్యాధికారిగా శ్రీరాం మొండ య్యకు అదనపు బాధ్యతలు అప్పగిస్తూ పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ నవీన్ నికోలస్ ఉత్త ర్వులు జారీ చేశారు.

పిటిసి, సిరిసిల్ల

**పైడిపల్లి పరిశీలన**

పైడిపల్లిలో నిర్మాణంలో ఉన్న కన్స్ట్రక్షన్ అండ్ డెమాలిషన్ ప్లాంట్ పనులను వేగవంతం చేసి, నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ వెంకన్న అధికారులను ఆదేశించారు.

పిటిసి, వరంగల్